యాదవులకు టీడీపీ నాయకుల టోపీ


వైఎస్సార్‌సీపీతోనే ఉంటామన్న అయినాడ పంచాయతీ యాదవ కుటుంబాలు

తగరపువలస: పద్మనాభం మండలం అయినాడ పంచాయతీకి చెందిన 50 యాదవ కుటుంబాలకు ఆదివారం టీడీపీ నాయకులు టోపీ వేశారు. నగరంలో యాదవుల సమావేశానికి అని మాయ మాటలు చెప్పి తీసుకెళ్లి గంటా శ్రీనివాసరావుతో పసుపు కండువాలు వేయించారు. మోసాన్ని గ్రహించిన యాదవ కుటుంబాలు తామంతా వైఎస్సార్‌సీపీతోనే ఉంటామని స్పష్టం చేశారు. తమకు టీడీపీ హయాంలో ఎలాంటి సంక్షేమ పథకాలూ అందలేదన్నారు. సీఎం వైఎస్ జగన్ పాలనలోనే తాము ఎన్నో సంక్షేమ పథకాలు అందుకున్నామన్నారు. వీరికి పంచాయతీ నాయకులు మామిడి శివరామకృష్ణ, కోరాడ పాపారావు వైఎస్సార్‌సీపీ కండువాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు, గంటా నుంచి గ్రామస్థాయి కార్యకర్తల వరకు అందరిదీ మోసపూరితమైన, వెన్నుపోట్ల జీవితమేనన్నారు. వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.

మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

మద్దిలపాలెం : రాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమని వైఎస్సార్‌సీపీ భీమిలి నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం భీమిలి నియోజకవర్గ పరిధిలోని 15వ వార్డు దుర్గానగర్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంక్షేమాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్ది, పేదల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతి చోటా ఎన్నికల ప్రచారానికి లభిస్తున్న ఆదరణే ఇందుకు నిదర్శనమన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముత్తంశెట్టి కోరారు. ఈ ప్రచారంలో పార్టీ వార్డు ఇన్‌చార్జి అప్పారి గిరిబాబు, పార్టీ వార్డు అధ్యక్షుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు పీలా వెంకట్, ఆర్టీ వెంకటలక్ష్మి, నరాల సత్తిబాబు, నూతపాటి దిలీప్, రాంప్రసాద్, బుగత యేసురత్నం, తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీపరుడైన ముత్తంశెట్టిని ఎన్నుకుందాం


తర్లువాడ పంచాయతీలో వేతనదారులతో మాట్లాడుతున్న మజ్జి వెంకటరావు

తగరపువలస : నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి, నిజాయితీపరుడైన ముత్తంశెట్టి శ్రీనివాసరావును మరోమారు భీమిలి ఎమ్మెల్యేగా ఎన్నుకుందామని జీవీఎంసీ విప్ డాక్టర్ ముత్తంశెట్టి ప్రియాంక కోరారు. సోమవారం ఆమె ఆనందపురం మండలంలోని తర్లువాడ, గండిగుండం, పేకేరు పంచాయతీల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకం వేతనదారులతో మాట్లాడారు. గత ఎన్నికల మేనిఫెస్టోను 99 శాతం అమలు చేసిన దమ్మున్న సీఎం వైఎస్ జగన్ అని కొనియాడారు. మరోమారు అంతకంటే మెరుగైన సంక్షేమంతో కూడిన మేనిఫెస్టోతో వచ్చిన సీఎం జగన్‌ను ఆశీర్వదించి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, పాండ్రంగి శ్రీను, సర్పంచ్‌లు గండ్రెడ్డి శ్రీను, బాలి రాంబాబు నాయుడు, బోని అప్పలనాయుడు, ఇల్లపు వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ విజనరీ నాయకుడు

- వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి
- పరిపాలన రాజధానితో ఉత్తరాంధ్రలో మరింత అభివృద్ధి
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి


ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

కొమ్మాది : రాష్ట్రంలో సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి చేస్తూ రాబోయే తరానికి కూడా చక్కటి భవిష్యత్ అందించే విజన్ ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి అన్నారు. జీవీఎంసీ 8వ వార్డు రుషికొండ, వాడపాలెం, స్వర్ణభారతి నగర్ ప్రాంతాల్లో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే కాలంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్స్, మెడికల్ కాలేజీలు, ఫ్లై ఓవర్స్, ఆరులైన్ల రోడ్లు, మెట్రో ట్రైన్స్, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులు రాబోతున్నాయన్నారు. వీటితోపాటు ఐటీ రంగాన్ని కూడా అభివృద్ధి పరిచే విధంగా సీఎం జగన్ పరిపాలన సాగుతుందని ఆమె తెలిపారు. ఇప్పటికే విద్య, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడ్డాయన్నారు. విశాఖ ఆడపడుచుగా ఇక్కడి ప్రజలు తనను ఆదరిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో తమను గెలిపిస్తే విశాఖను మరింత అభివృద్ధి చేసే విధంగా ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు వల్ల ప్రజలు ఎక్కడికి వెళ్లినా బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రానున్న రోజుల్లో ఎండాడ, రుషికొండ సూపర్ సిటీగా మారుతుందని పేర్కొన్నారు. సీఎం జగన్ మరోసారి ముఖ్యమంత్రి కాగానే విశాఖతోపాటు ఉత్తరాంధ్ర మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. పరిపాలనా రాజధాని వల్ల ముఖ్యమంత్రి మన నియోజకవర్గంలోనే ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, కార్పొరేటర్ లొడగల అప్పారావు, వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి, మాజీ సర్పంచ్ చెన్నాదాస్, ఉప్పులూరి గోపి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

• సుందరంగా ప్రగతి మార్గాలు

డెవలప్‌మెంట్ వాచ్

భీమిలి నియోజకవర్గంలో గడచిన ఐదేళ్లలో రూ.2,050 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయి. వీటిలో ప్రధానంగా జీవీఎంసీ పరిధిలోని 9 వార్డులు, గ్రామీణ ప్రాంతాలకు చెందిన 60కు పైగా పంచాయితీల్లో బీటీ రోడ్లు, సీసీ రోడ్లతో గ్రామాల అనుసంధానం జరిగింది. ఇవే కాకుండా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల ద్వారా ప్రతి సచివాలయం పరిధిలో కేటాయించిన రూ.20 లక్షలతో సుందరంగా రహదారులు నిర్మించారు. దీంతో నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఈ ప్రగతి మార్గాల్లో వాహనదారులు రయ్‌రయ్‌మంటూ రాకపోకలు సాగిస్తున్నారు. – తగరపువలస


రూ.70 లక్షలతో నిర్మించిన చిట్టివలస - శ్రీరామనగర్ - కొత్త మూలకుద్దు రహదారి


రూ.75 లక్షలతో చిట్టివలస - చిల్లపేట మార్గంలో నిర్మించిన బీటీ రోడ్డు


జీవీఎంసీ ఒకటో వార్డు బంగ్లామెట్ట - శ్రీనగర్ మార్గంలో రూ.52 లక్షలతో నిర్మించిన రోడ్డు


చిట్టివలస బంతాట మైదానాన్ని ఆనుకుని రూ.25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు

వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు


వైఎస్సార్ సీపీలో చేరిన వారితో కార్పొరేటర్ ముత్తంశెట్టి లక్ష్మీ ప్రియాంక

పీఎం పాలెం: జీవీఎంసీ 6వ వార్డు పీఎం పాలెంలో గల టీడీపీ, జనసేనకు చెందిన 200 మంది సోమవారం సాయంత్రం వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి కార్పొరేటర్ ముత్తంశెట్టి లక్ష్మీ ప్రియాంక కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మునుపెన్నడూ లేని విధంగా మధురవాడను అభివృద్ధి చేశారన్నారు. సీఎం జగన్ పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. రానున్న ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గంలో మరలా వైఎస్సార్‌సీపీ జెండా ఎగురుతుందని స్పష్టం చేశారు. ఎక్కడకు వెళ్లినా ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ, ఆదరిస్తున్నారన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు.

కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు బొట్టా అప్పలరాజు, నాయకులు గాదె రోశిరెడ్డి, వరలక్ష్మి, కె.లావణ్య, నర్సింహారావు, పి.సూరిబాబు, కోరాడ రాజు, ఎం.ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

'గంటా' మాయమాటలు నమ్మొద్దు

- అవకాశవాదికి ఓటుతో బుద్ధి చెప్పండి
- చంద్రబాబు మాయా మేనిఫెస్టోను ఎవరూ నమ్మడం లేదు
- సీఎం జగన్ పాలనలోనే అందరికీ మేలు
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


బంటుపల్లి కల్లాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


బంటుపల్లి కల్లాలలో జై జగన్ నినాదాలతో హోరెత్తిస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు

తగరపువలస : ఎన్నికలప్పుడు మాత్రమే కనిపించే గంటా శ్రీనివాసరావు మాయమాటలు ఎవరూ నమ్మొద్దని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. ప్రజలను పట్టించుకోని అవకాశవాద నాయకుడికి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. పిలిస్తే పలికే తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. సోమవారం సాయంత్రం ఆనందపురం మండలంలోని బంటుపల్లి కల్లాలు, ముకుందపురం, పందలపాక, ముచ్చర్ల పంచాయితీల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మొదటిసారి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోతో రాష్ట్రంలో 95 శాతం మందికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. ఈ సారి ఎన్నికల్లో మిగిలిన వారికి కూడా పూర్తిగా పథకాలు అందించేలా మేనిఫెస్టోను రూపొందించారని కొనియాడారు. అర్హులందరికీ సీఎం జగన్ 30 రకాల సంక్షేమ పథకాలు అందించారన్నారు. ప్రతి పంచాయతీలో ఒక్కో కుటుంబానికి సగటున రూ.2 లక్షలు అందించిన ఘనత దేశంలోనే మన ముఖ్యమంత్రి జగన్‌కు దక్కుతుందన్నారు. మంచి జరిగితేనే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్న దమ్మున్న నాయకుడు జగన్ అని కొనియాడారు. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్‌లు ప్రతి గ్రామంలో అందుబాటులో ఉంచడమే కాకుండా వలంటీర్ల ద్వారా గడప ముందుకే సంక్షేమ పథకాలు అందించారన్నారు.

జన్మభూమి కమిటీల దోపిడీ మనకొద్దు

చంద్రబాబు గతంలో మహిళలకు సున్నా వడ్డీ, డ్వాక్రా రుణమాఫీ పేరుతో మోసం చేశారన్నారు. మళ్లీ బాబు మాయమాటలు నమ్మి మోసపోవడానికి ఎవరూ సిద్ధంగా లేరన్నారు. జన్మభూమి కమిటీలు వర్గాలుగా ఏర్పడి ప్రజలను దారుణంగా దోచుకు తిన్నారని గుర్తు చేశారు. అటువంటి దోపిడీ పాలన మనకొద్దన్నారు. కరోనా వంటి కష్టకాలంలో కూడా సీఎం జగన్ ప్రజల సంక్షేమాన్ని విడిచి పెట్టలేదన్నారు. ప్రజలకు, నాయకులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే గౌరవం లభించిందన్నారు. మెజారిటీ ప్రజల మన్ననలు పొందిన సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు భీమిలి ఎమ్మెల్యేగా తనను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైఎస్ జగన్ మరోమారు గెలిచి విశాఖను రాజధానిగా చేస్తారన్నారు. ముందుగా పందలపాకలో నేల వేషాలతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ బోని అప్పలనాయుడు, శొంఠ్యాం నాయకుడు బొద్దపు శ్రీను, పాండ్రంగి శ్రీను, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు కోన పైడిరాజు, శ్రీను, కోరాడ సూర్యకుమారి, కోరాడ అచ్యుత రామరాజు, దవళ నాగేశ్వరరావు, విజినిగిరి అప్పలనాయుడు, రెల్లి వెంకటరావు, కలిమి గంగరాజు, తొమురోతు లక్ష్మి, షిణగం ఎర్రయ్య, గుసిడి ముత్యాలు, కోన అప్పలరాజు, చందక అప్పలరాజు, గండ్రెడ్డి సూర్యనారాయణ, బంటుపల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.


బాకూరుపాలెంలో మాట్లాడుతున్న పందలపాక సర్పంచ్ దవళ నాగేశ్వరరావు

ప్రచార పర్వం


తగరపువలస : ఆనందపురం మండలం గండిగుండంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బంక సత్యం, సర్పంచ్ గండ్రెడ్డి శ్రీను, మదపాడ శ్రీను, సత్తిబాబు, పాండ్రంగి శ్రీను


తగరపువలస : తాటితూరులో ప్రచారం చేస్తున్న సర్పంచ్ శిరిగుడి ఈశ్వరరావు, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు దుంపల నాగమణి, కొయ్య శ్రీనివాస రెడ్డి, చిల్ల కృష్ణారెడ్డి, ఉండబట్ల చిన్నారావు, సరగడ వెంకట రమణారెడ్డి, కొయ్య రమేష్‌రెడ్డి


భీమిలి: జీవీఎంసీ 3వ వార్డు పరిధిలో ప్రచారం చేస్తున్న రాంభుక్త ప్రభాకర్‌నాయుడు, బోని సంజీవరావు, సంకురుభుక్త రమేష్, బోని శ్రీను, ప్రగడ చంటి, ముకుంద సంతోష్, చందక రాజశేఖర్, సురేష్


పద్మనాభం : తునివలస పంచాయితీలో ప్రచారంలో సర్పంచ్ సుంకర బంగారప్పడు, ఎంపీటీసీ సభ్యుడు కిలారి సూర్యనారాయణ, అల్లలు అప్పలరాజు, ఉప సర్పంచ్ పవన్


తగరపువలస : జీవీఎంసీ ఒకటో వార్డులో ప్రచారం చేస్తున్న వార్డు అధ్యక్షుడు జగుపల్లి ప్రసాద్, కొండ్రు రమణ, జగుపల్లి సతీష్, తమ్మిన విజయశంకర్, గూడెల నాని


మధురవాడ : జీవీఎంసీ 5వ వార్డు కొమ్మాది వైఎస్సార్ కాలనీలో ప్రచారం చేస్తున్న వేమల సుశీల, లక్ష్మి, మహేష్ రెడ్డి, మాధవి


మధురవాడ : జీవీఎంసీ 7వ వార్డు చంద్రంపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు పీకేఎం పాత్రుడు, జగ్గుపిల్లి నరేష్, నాగోతి తాతారావు, పిళ్లా వెంకటరమణ, జగ్గుపిల్లి సురేష్, నాగోతి రాజు, వాండ్రాసి వినోద్


పద్మనాభం : పాండ్రంగి పంచాయితీ కురపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ రాంబాబు, అంజూరి అప్పారావు

ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఫిర్యాదు

తగరపువలస : భీమిలి మండలం శింగనబంద మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ (వీఆర్పీ) గాడు సన్యాసినాయుడు అలియాస్ బోస్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను నియోజకవర్గ ఎన్నికల అధికారి, భీమిలి ఆర్డీవో ఎస్.భాస్కరరెడ్డికి సోమవారం ఫిర్యాదు చేశారు. పంచాయతీలోని తుమ్మల చెరువులో బోస్ ఆధ్వర్యంలో సోమవారం అనుమతులు లేకుండా టెంట్లు, కార్పెట్లు, బల్లలు వేసి గంటా శ్రీనివాసరావు కుమారుడు రవితేజ, మరికొందరు టీడీపీ నాయకులతో ఎన్నికల ప్రచారం చేశారన్నారు. కూలీలకు బలవంతంగా పని ప్రదేశంలో కండువాలు వేయించి, ఆ పార్టీలో చేరినట్లు ప్రచారం చేశారన్నారు. టీడీపీకి ఓటు వేయకపోతే ఉపాధి హామీ పనుల్లో పెట్టుకోనని బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. బోస్‌పై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి మద్దిల వెంకటరమణ ఓ ప్రకటనలో కోరారు.

గెడ్డ స్థలం ఆక్రమణపై అధికారులకు ఫిర్యాదు

మధురవాడ: విశాఖ రూరల్ మండలం స్వతంత్రనగర్‌లో గెడ్డ స్థలం ఆక్రమణపై స్థానిక యువత రెవెన్యూ, జీవీఎంసీ, విద్యుత్ శాఖ అధికారులకు వేర్వేరుగా సోమవారం ఫిర్యాదు చేశారు. ఇక్కడ లక్ష్మీదేవి అమ్మ వారి గుడి నుంచి దోబీఖానా మీదుగా జాతీయ రహదారి దాటి ప్రవహించే భారీ గెడ్డ స్థలం వుండగా... వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద స్థానిక నాయకులు కొందరు టీడీపీ, జనసేన అండతో ఓ వ్యక్తికి రాసిచ్చేశారు. దీంతో సుమారు 120 గజాలు స్థలం చేజిక్కించుకున్న ఆ వ్యక్తి ఇల్లు నిర్మాణం పూర్తి చేసేసి సున్నం కూడా వేసేశాడు. ఈ తతంగంపై 'టీడీపీ, జనసేన అండతో గెడ్డ స్థలం కబ్జా' శీర్షికతో సాక్షి పత్రికలో సోమవారం వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. దీంతో స్థానిక యువకులు స్వామి, సంతోష్, వాసు తదితరులు ఆక్రమణలు తొలగించి, ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని సోమవారం అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిలో నిర్మించిన ఇంటికి పొందిన కరెంటు కనెక్షన్ కూడా రద్దు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ఈ వ్యవహారంలో సుమారు రూ.5 లక్షలు చేతులు మారినట్టు యువకులు ఆరోపించారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ భూమి పరిరక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు.

మార్షల్ ఆర్ట్స్ శిక్షణకు ఆహ్వానం

తగరపువలస : స్థానిక ఆదర్శనగర్‌లో ఉచితంగా మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ కోసం ఆసక్తి కలిగిన బాలబాలికలకు పీఎన్ఆర్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆహ్వానం పలుకుతోంది. ఈ నెల ఒకటిన ప్రారంభమైన శిక్షణ 31 వరకు కొనసాగుతుందన్నారు. బ్లాక్ బెల్ట్ గ్రహీతలు బంగారు గౌతమ్, సన్నీల ఆధ్వర్యంలో రోజూ ఉదయం 6 గంటల నుంచి 7.30 వరకు శిక్షణ ఉంటుందని చీఫ్ కోచ్ బంగారు పరదేసి తెలిపారు. వివరాలకు 79897 40974, 81214 51872లో సంప్రదించాలని కోరారు.

మందుబాబులకు జరిమానా

పీఎం పాలెం: జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడిన వారికి న్యాయస్థానం రూ.69.5 వేల జరిమానా విధించింది. ఇందుకు సంబంధించి పీఎం పాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటరావు తెలిపిన వివరాల ప్రకారం... జాతీయ రహదారిపై ఇటీవల తనిఖీలు నిర్వహించగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న 33 మందిపై కేసులు నమోదు చేశారు. వారిని సోమవారం న్యాయస్థానంలో హాజరుపరచగా ఒక్కొక్కరికీ రూ.2 వేలు నుంచి రూ.3 వేలు చొప్పున మొత్తం రూ.69.5 వేల జరిమానా న్యాయమూర్తి విధించారని ఎస్ఐ తెలిపారు.

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు


మధురవాడ శివశక్తినగర్‌లో మజ్జిగ అందిస్తున్న నిర్వాహకులు

మధురవాడ : కొమ్మాది జంక్షన్ వద్ద శివశక్తినగర్ రోడ్డులో గణేష్ యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో భాగంగా మజ్జిగ చలివేంద్రం సోమవారం ఏర్పాటు చేశారు. వేసవి తాపంతో ఇబ్బందులు పడుతున్న పాదచారులు, వాహనదారులకు చల్లని మజ్జిగ పంచి పెట్టారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ రెండు నెలలపాటు మజ్జిగ పంపిణీ చేస్తామని, అంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే శిష్టకరణాలకు గుర్తింపు


ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న ప్రశాంతి

తగరపువలస: వైఎస్సార్‌సీపీతోనే శిష్టకరణాలకు ఆదరణ, గుర్తింపు లభించిందని ఆ సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు, వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి డబ్బీరు ప్రశాంతి అన్నారు. ఆమె భీమిలి డివిజన్‌లో శిష్టకరణాలను సోమవారం ఇంటింటికీ వెళ్లి కలిసి సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. తమకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు రుణం తీర్చుకునే తరుణం వచ్చిందని తెలిపారు. అందరూ విధిగా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని ప్రచారం చేశారు.